ఇల్లందకుంట: కనగర్తిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ మట్ట రజితావాసుదేవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు

హుజూరాబాద్ రూరల్: చెల్పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని, ఎంపీపీ రాణి, నాయకులు

ఇంటింటికీ గులాబీ దండు

- ప్రచారంలో దూకుడు పెంచిన బీఆర్ఎస్ శ్రేణులు
- ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి



జమ్మికుంట: 21వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, నవంబర్ 26: బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాలతో పాటు.. మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో ఇంటింటికీ గులాబీ దండు కదిలింది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో బీఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచింది. ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డినే గెలిపించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ఓటర్లకు చూపిస్తున్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుంచారు. ప్రతి ఇంటికీ అందుతున్న సంక్షేమ పథకాలపై చర్చ పెట్టారు. కాంగ్రెస్, బీజేపీలను గెలిస్తే అభివృద్ధి, సంక్షేమం కుంటుపడతాయని, ప్రజా వ్యతిరేక పార్టీలకు గుణపాఠం చెప్పాలని కోరారు. కాగా, బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారానికి ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు వస్తున్నది. బీఆర్ఎస్‌కే ఓటేస్తామని, కౌశిక్‌రెడ్డిని గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దొడ్డె మమత, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న-కోటి, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలున్నారు.

ఇల్లందకుంటలో..

ఇల్లందకుంట, నవంబర్ 26: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచులు మట్ట రజితావాసుదేవరెడ్డి, రాజిరెడ్డి, రాజు, దిలీప్ రెడ్డి, వెంకటస్వామి, మానసా మహేందర్, అరుణా సదానందం, మొగిలి, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్, రామస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కందాల కొమురెల్లి, ఉడుత వీరస్వామి, బీఆర్ఎస్ నాయకులు విక్రమ్, ఎల్లయ్య, తిరుపతిరెడ్డి, బుర్ర రమేశ్, కుమారస్వామి, మర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

వీణవంకలో..

వీణవంక, నవంబర్ 26: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో హుజూరాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వీణవంకలో పాడి కార్తీక్‌రెడ్డి, దేశాయిపల్లిలో ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, ఎలుబాకలో జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, చల్లూరులో జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, వల్భాపూర్‌లో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ మండలంలో..

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 26: మండలంలోని చెల్పూర్, జూపాక, కాట్రపల్లి, సిర్సపల్లి, తుమ్మనపల్లి, రాంపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. చెల్పూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సతీమణి శాలిని, జూపాకలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇరుమల్ల రాణీసురేందర్‌రెడ్డి, సర్పంచులు మనోహర్, అంకూస్, సువర్ణాల సునయానం, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో..

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 26: హుజూరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం జోరందుకున్నది. 28వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, 7వ వార్డులో వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, 15వ వార్డులో స్థానిక కౌన్సిలర్, పార్టీ పట్టణ అధ్యక్షురాలు కల్లెపల్లి రమాదేవి ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 24వ వార్డులో స్థానిక కౌన్సిలర్ కుమారుడు, బీఆర్ఎస్ నాయకుడు పోతరవేణి అనిల్‌యాదవ్, నాయకులు గడప గడపకూ తిరిగి కరపత్రాలు పంచుతూ ఓటు అభ్యర్థించారు. అలాగే 29వ వార్డులో స్థానిక కౌన్సిలర్ రమేశ్, 27వ వార్డులో స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 7వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు నవీన్, వసంత, రాధిక, రాజేశ్వరి, అలేఖ్య, సమ్మయ్య, సారయ్య, నాగరాజు, బన్నీ, రామకృష్ణ, సంపత్, రంజిత్, మహేష్, కన్నయ్య ప్రచారంలో పాల్గొన్నారు. 15, 24, 28, 27, 29వ వార్డులో స్థానిక కౌన్సిలర్లు రామాదేవి, పోతరవేణి రాజకొమురమ్మ, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ముక్క రమేశ్, బీఆర్ఎస్ వార్డుల అధ్యక్షులు వడ్లకొండ కిరణ్‌గౌడ్, మల్లయ్య, రాజయ్య, మూశం మార్కండేయ, సోషల్‌మీడియా అధ్యక్షుడు వెంకటరమణ గౌడ్, మాసాడి సమ్మారావు, శివయాదవ్, కమార్ యాదవ్, రాకేశ్‌యాదవ్, 29వ వార్డులో నాయకులు మొలుగు శ్రీనివాస్, అనిల్, ఎర్ర రవి, ముక్క కనుకలక్ష్మి, ముక్క చిన్న రమేశ్, పర్లపల్లి శ్రీలత, మైస అనుజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీణవంక: రెడ్డిపల్లిలో ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న సర్పంచ్ పోతుల నర్సయ్య, నాయకులు



హుజూరాబాద్‌టౌన్: 15వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్, పార్టీ పట్టణ అధ్యక్షురాలు రమాదేవి, నాయకులు

వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు

జమ్మికుంట, నవంబర్ 26: పట్టణంలోని వెంకటాద్రినగర్‌లోగల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేందర్‌గుప్తా ఆధ్వర్యంలో భక్తుల కోసం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు, హరికృష్ణమాచార్యులు వేద మంత్రోచ్చారణల మధ్య సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. తర్వాత ఆలయ కమిటీ భక్తుల కోసం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ, వలంటీర్లు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 26: కార్తీకమాసం సందర్భంగా పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. వేద పండితుడు గూడా జగదీశ్వరశర్మ.. వ్రత కథలు, వ్రత విశిష్టత గురించి తెలియజేశారు. ఆలయ ప్రధాన పూజారులు సుజిత్, కిరణ్ వ్రతం అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ సేవాసమితి కమిటీ సభ్యులు, గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే విశ్వకర్మలకు గుర్తింపు

- ఆదరించే ప్రభుత్వానికి అండగా ఉండండి
- రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్



మాట్లాడుతున్న తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్26: ఉమ్మడి రాష్ట్రంలో విశ్వకర్మలను పెద్దగా ఏ పార్టీ గుర్తించలేదని, కానీ సీఎం కేసీఆర్ రాజకీయంగా గుర్తించి తగిన ప్రాధాన్యత ఇచ్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని విశ్వకర్మ సంఘం భవనంలో ఆదివారం ఆ సంఘం గౌరవాధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన పట్టణ విశ్వకర్మ సంఘం ఆత్మీయ సమావేశంలో గెల్లు శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలి శాసనసభకు విశ్వకర్మ ముద్దుబిడ్డ ఆయన మధుసూదనాచారిని తొలి స్పీకర్ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. హుజూరాబాద్‌లో వడ్లూరి విజయకుమార్‌ను మున్సిపల్ చైర్మన్‌గా చేసింది బీఆర్ఎస్సేనని శ్రీనివాస్ గుర్తు చేశారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటుచేసి విశ్వకర్మలను తగిన రీతిలో గుర్తిస్తామన్నారు. ఏ పార్టీతో అయితే మనం బాగుపడతామో విశ్వకర్మలు గుర్తించాలని, 24 గంటల కరెంటు ఇచ్చి విశ్వకర్మల కుల వృత్తి పనికి వెన్నుదన్నుగా ఉంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా ఉండి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ అధ్యక్షుడు వీ రఘుచారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్, బీఎస్ ఇమ్రాన్, విశ్వకర్మ సంఘం నాయకులు తాటికొండ శ్రీనివాస్, రావుల భిక్షపతి, రాజు, సమ్మయ్య, శ్రీనివాస్‌తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బీజేపీ సీనియర్ నేత



సతీశ్‌కుమార్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మండలి విప్ పాడి కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్‌టౌన్, నవంబర్26: బీజేపీ సీనియర్ నాయకుడు, బెస్త కుల సంఘం నేత, హుజూరాబాద్ వాకర్స్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి అంపటి సతీశ్‌కుమార్ ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. స్థానిక సిటీ సెంటర్‌లోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సతీశ్‌కుమార్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరానన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్, ముక్క రమేశ్, చింత శ్రీనివాస్, కొండ్ర నరేశ్, విడపు రాజు, కొలిపాక సమ్మయ్య, భాస్కర్ చారి, బత్తుల సమ్మయ్య తదితరులున్నారు.

మాజీ మంత్రి పెద్దిరెడ్డికి వినోద్‌కుమార్ పరామర్శ

యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న పెద్దిరెడ్డి

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 26: బీఆర్ఎస్ హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి జ్వరంతో బాధపడుతూ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయనను శనివారం సాయంత్రం పరామర్శించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ బోయినపల్లి వినోద్‌కుమార్ సలహా మేరకు హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చేర్పించగా, చికిత్స పొందుతున్నట్లు పెద్దిరెడ్డి అనుచరులు తెలిపారు. ప్రస్తుతం పెద్దిరెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉందని, వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారని వారు తెలిపారు.

హుజూరాబాద్ వాసికి న్యాయశ్రీ అవార్డు

హుజూరాబాద్‌టౌన్, నవంబర్26: హుజూరాబాద్‌కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ముక్కెర రాజుకు మదర్ ఫౌండేషన్, హైదరాబాద్ న్యాయశ్రీ అవార్డును ప్రదానం చేసింది. జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ముక్కెర రాజు తరపున ఆయన కుమార్తె హైకోర్టు న్యాయవాది సాహితి శ్రీ కావ్య హైకోర్టు న్యాయమూర్తి ఎస్ నంద, భీంరావ్ యశ్వంత్ అంబేద్కర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ముక్కెర రాజును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.